

# సినిమా



## అనుకోకుండా జరిగిపోయింది.. కొంపతీసి ఎంగేజ్మెంట్ గురించా?




నేషనల్ క్రష్ గా భారీ పాపులారిటీ సొంతం చేసుకున్న రష్మిక మందన్న గత కొంతకాలంగా విజయ్ దేవరకొండతో రిలేషన్ లో ఉంది అంటూ వార్తలు వినిపించాయి.. కానీ ఈ విషయంపై ఈ జంట అధికారికంగా స్పందించలేదు. దీనికి తోడు అక్టోబర్ 3వ తేదీన అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యుల మధ్య రహస్యంగా నిశ్చితార్థం చేసుకున్నారు అంటూ వార్తలు వస్తున్నాయి. దీనిని కూడా అధికారికంగా ప్రకటించలేదు. దీనికి తోడు నిశ్చితార్థం తర్వాత విజయ్ దేవరకొండ పుట్టపర్తిలో దర్శనమిచ్చారు. అక్కడ ఆయన స్థానికుల నుంచి బొకే అందుకుంటున్న ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో ఆయన చేతికి ఉన్న ఉంగరం కూడా ఇప్పుడు వార్తల్లో నిలిచింది. ఇదిలా ఉండగా ఇప్పుడు తాజాగా రష్మిక మందన్న అనుకోకుండా జరిగిపోయింది అంటూ చేసిన ఒక కామెంట్ అందరిలో మళ్లీ అనుమానాలు రేకెత్తించింది. కొంపతీసి ఎంగేజ్మెంట్ గురించి ఈమె మాట్లాడిందా అంటూ తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. మరి రష్మిక దేని గురించి ఈ కామెంట్ చేసింది అనే విషయం ఇప్పుడు చూద్దాం.. అసలు విషయంలోకి వెళ్తే.. తాజాగా రష్మిక మందన్న నటిస్తున్న థామా నుండీ విడుదలైన ఒక పాట గురించి ఈ కామెంట్ చేసినట్లు తెలుస్తోంది. ఇటీవల థామా నుంచి "నువ్వు నా సొంతమా" అనే పాట విడుదలై ఆకట్టుకుంది. ఇందులో రష్మిక తన అందంతో డాన్స్ మూమెంట్స్ తో అందరినీ అబ్బురపరిచింది. తాజాగా ఈ పాట వెనుక ఉన్న రహస్యాన్ని ఆమె వెల్లడించింది. దీనిపై ఆమె స్పందిస్తూ.. "మేము దాదాపు 12 రోజులపాటు ఒక అద్భుతమైన ప్రదేశంలో షూటింగ్ నిర్వహించాము. అయితే చివరి రోజు మా దర్శక నిర్మాతలకు ఒక ఆలోచన వచ్చింది. ఈ ప్రదేశం ఇంత బాగుంది కదా.. మనం ఇక్కడే పాట ఎందుకు చేయకూడదు" అని అన్నారు. అందరికీ ఆ ఆలోచన నచ్చింది. అలా ఆ లొకేషన్ లో మూడు నాలుగు రోజుల పాటు రిహార్సల్స్ చేసి పాటను షూటింగ్ చేశాము. ఇది ప్లాన్ చేసిన వాటికంటే చాలా బాగా వచ్చింది. ఏది ఏమైనా అనుకోకుండా తీసుకున్న నిర్ణయం అటు చిత్ర బృందాన్నే కాదు ఇటు ఆడియన్స్ ని కూడా మెప్పించింది. ఈ పాటలో భాగమైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు.. తప్పకుండా థియేటర్లలో ఈ పాటను ఎంజాయ్ చేస్తారని భావిస్తున్నాం" అంటూ కామెంట్ చేసింది రష్మిక మందన్న. రష్మిక మందన్న సినిమాల విషయానికి వస్తే.. ఈ ముద్దుగుమ్మ ప్రస్తుతం థామా అనే బాలీవుడ్ సినిమాతో పాటు యానిమల్ మూవీకి సీక్వెల్ కి వచ్చే యానిమల్ పార్క్ లో కూడా నటిస్తోంది. అలాగే తెలుగులో లేడీ ఓరియంటెడ్ మూవీస్ అయిన ది గర్ల్ ఫ్రెండ్, మైసా వంటి సినిమాలు చేస్తోంది. బన్నీ – అట్లీ కాంబోలో వస్తున్న సినిమాలో కూడా కీ రోల్ పోషిస్తున్నట్టు టాక్ వినిపిస్తోంది. అంతేకాకుండా పుష్ప -2 కి సీక్వెల్ గా వచ్చే పుష్ప-3 లో కూడా నటిస్తోంది. అలా సీక్వెల్స్, లేడీ ఓరియెంటెడ్ మూవీస్ లతో చాలా బిజీగా గడుపుతోంది రష్మిక మందన్న.




## కాంతార 2లో రిషబ్ భార్యాపిల్లలు నటించారని తెలుసా.. ఈమె బ్యాక్ గ్రౌండ్ ఇదే!

సాధారణంగా ఒక సినిమా రూపొందుతోందంటే.. అది పక్కా బ్లాక్ బాస్టర్ హిట్ అవుతుందంటే.. అందులో కచ్చితంగా తమ కుటుంబ సభ్యులను కూడా భాగం చేయాలి అని సెలబ్రిటీలు ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. ఇప్పటికే మహేష్ బాబును మొదలుకొని ఎంతోమంది హీరోలు తమ తమ సినిమాలలో తమ వారసులను నటింపచేసిన విషయం తెలిసిందే.. ఇప్పుడు రిషబ్ శెట్టి వంతు.. 2022లో కాంతార అంటూ స్వీయ దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు వచ్చిన రిషబ్ శెట్టి.. ఇప్పుడు ఆ సినిమాకు ప్రీక్వెల్ గా కాంతార చాప్టర్ వన్ అంటూ మరోసారి ప్రేక్షకుల ముందుకు వచ్చారు. మొదటి షో తోనే సూపర్ హిట్ టాక్ సొంతం చేసుకున్న ఈ సినిమా.. మొదటి రోజు ఏకంగా 89 కోట్లకు పైగా కలెక్షన్లు వసూలు చేసి సంచలనం సృష్టించింది. రుక్మిణీ వసంత్.. కనకావతి పాత్రలో యువరాణిగా అదరగొట్టేసింది. అలాగే జయరాం, గుల్షన్ దేవయ్య లాంటి నటీనటులు తమ పాత్రలకు పూర్తిస్థాయి న్యాయం చేశారు. ఇదిలా ఉండగా తాజాగా ఈ సినిమా థియేటర్లలో 90% ఆక్యూపెన్సితో రన్ అవుతోంది. అటు కలెక్షన్లు కూడా వందల కోట్లు రాబడుతూ సంచలనం సృష్టిస్తున్న ఈ సినిమాలో రిషబ్ శెట్టి భార్యా పిల్లల్ని కూడా నటింపచేశారని తెలిసి అందరూ ఆశ్చర్యపోతున్నారు. విషయం తెలియడంతో వాళ్ళు ఏ పాత్రలలో కనిపించారు అంటూ తమ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మరి రిషబ్ శెట్టి భార్యా పిల్లలకు ఎలాంటి పాత్రలు ఇచ్చారు? ఏ సన్నివేశంలో వాళ్ళు తెరపై కనిపిస్తారు? అనే విషయం ఇప్పుడు చూద్దాం.ఈ సినిమాలో రిషబ్ శెట్టి భార్య ప్రగతి రిషబ్ శెట్టి ఒక చిన్న పాత్ర పోషించింది. నిజానికి ఆమె పాత్రను క్షుణ్ణంగా పరిశీలన చేస్తే తప్ప ఐడెంటిఫై చేయలేము అనేది వాస్తవం. సినిమాలో కీలకమైన రథం సీన్లో రిషబ్ శెట్టి వీరోచితంగా పోరాడే సమయంలో ఒక లేడీ, ఇద్దరు పిల్లలను కాపాడుబోయే క్రమంలో కిందపడతాడు. అక్కడ రిషబ్ కాపాడే లేడీ పాత్రలో ప్రగతి రిషబ్ శెట్టి కనిపిస్తుంది. అక్కడ కనిపించిన ఆ ఇద్దరు పిల్లలు రిషబ్ శెట్టి పిల్లలు. అయితే ఇది కేవలం కొన్ని సెకండ్స్ మాత్రమే కనిపించే సన్నివేశం. అలాగే కాంతార చిత్రంలో కూడా ప్రగతి నటించింది. కాంతార సినిమా స్టార్టింగ్ లోనే రాజుకు భార్యగా పిల్లాడిని ఎత్తుకొని కనిపిస్తుంది ప్రగతి రిషబ్ శెట్టి. అలా భర్త దర్శకత్వం చేసిన ఈ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ మూవీలో ప్రగతి కూడా స్క్రీన్ షేర్ చేసుకోవడం గమనార్హం. అంతేకాదు కన్నడ చాప్టర్ 1 సక్సెస్ పట్ల ఇటీవల భావోద్వేగానికి కూడా గురైంది ప్రగతి. ప్రగతి విషయానికి వస్తే.. 2017 ఫిబ్రవరి 9న కర్ణాటకలో జరిగిన ఒక సన్నిహిత సాంప్రదాయ వేడుకలో ప్రగతిని వివాహం చేసుకున్నారు రిషబ్ శెట్టి. ప్రగతి వృత్తి రీత్యా సాఫ్ట్వేర్ ఇంజనీర్.అందుకే ఎక్కువగా ఆమె మీడియా కంటపడదు. అప్పుడప్పుడు రిషబ్ తో కలిసి బహిరంగ కార్యక్రమాలలో కనిపిస్తూ ఉంటుంది. సాఫ్ట్వేర్ ఉద్యోగం ఇటు పిల్లల ఆలనా పాలనా.. కుటుంబ బాధ్యతలు చేపట్టిన ప్రగతి లో ప్రొఫైల్ మెయింటైన్ చేయడం ప్రశంసనీయమని చెప్పవచ్చు. ఇకపోతే ప్రస్తుతం తన భర్త నిర్మాణ ప్రయాణంలో ప్రగతి కూడా మద్దతుగా నిలుస్తూ ఉండడం గమనార్హం.



## రిషబ్ శెట్టి.. ప్రభాస్ సరసన చేరాడుగా!




కన్నడ ప్రముఖ నటుడు రిషబ్ శెట్టి.. కాంతార మూవీతో పాన్ ఇండియా రేంజ్ లో గుర్తింపు సంపాదించుకున్న విషయం తెలిసిందే. మూడేళ్ల క్రితం రిలీజ్ అయిన ఆ సినిమాతో బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించారు. బ్లాక్ బస్టర్ హిట్ ను అందుకుని సత్తా చాటారు. అందరి దృష్టి తనవైపు తిప్పుకున్నారు. ఇప్పుడు కాంతారకు ప్రీక్వెల్ గా కాంతార చాప్టర్ 1తో థియేటర్స్ లో సందడి చేస్తున్నారు. సినిమాలో లీడ్ రోల్ లో నటిస్తూ.. దర్శకత్వం వహించిన ఆయన.. తన ఖాతాలో మరో బ్లాక్ బస్టర్ హిట్ ను వేసుకున్నారు. అన్ని వర్గాల ఆడియన్స్ ను మెప్పిస్తున్నారు. తన యాక్టింగ్ అండ్ మేకింగ్ టాలెంట్ తో ఇప్పటికే ఫిదా చేశారు. అక్టోబర్ 2వ తేదీన సినిమా రిలీజ్ అవ్వగా.. ముందు రోజు ప్రీమియర్స్ పడ్డాయి. అయితే అప్పటి వరకు పరిస్థితి ఒకలా ఉంటే.. ఆ తర్వాత మొత్తం మారిపోయింది. అడ్వాన్స్ బుకింగ్స్ ఒక్కసారిగా ఊపందుకున్నాయి. అందుకు ముఖ్య కారణం మౌత్ టాక్. ప్రీమియర్స్ షో పడ్డాక పాజిటివ్ మౌత్ టాక్ ఫుల్ గా స్ప్రెడ్ అయింది. దీంతో అంతా సినిమా చూసేందుకు ఇంట్రెస్టింగ్ చూపించారు. అంతా ముందు నుంచి టికెట్లు బుక్ చేసుకున్నారు. తద్వారా ఒక్క బుక్ మై షో టికెటింగ్ ప్లాట్ ఫామ్ లో తొలి రోజుకు గాను మిలియన్ టికెట్లకు పైగా అమ్ముడయ్యాయి. గురువారానికి గాను 1.28 మిలియన్ టిక్కెట్లు సేల్ అవ్వడం విశేషం. ఆ తర్వాత రోజు శుక్రవారానికి 1.27 మిలియన్ల, శనివారానికి 1.3 మిలియన్ల, ఆదివారానికి 1.04 మిలియన్ టిక్కెట్లు అమ్ముడయ్యాయి. దీంతో వరుసగా నాలుగు రోజులు కూడా.. బుక్ మై షోలో కాంతార ప్రీక్వెల్ కు మిలియన్ టికెట్ నెంబర్లు నమోదయ్యాయి. దీంతో ఆ సినిమా.. ఇప్పుడు ప్రభాస్ కల్కి 2898 ఏడీ సరసన చేరింది. గత ఏడాది రిలీజ్ అయిన కల్కి మూవీ.. తొలి నాలుగు రోజులు కూడా బుక్ మై షోలో మిలియన్ మార్క్ అందుకుంది. ఇప్పుడు ఆ ఘనతను కాంతార ప్రీక్వెల్ కూడా సాధించింది. అయితే అల్లు అర్జున్ పుష్ప-2 మూవీ ఆరు.. మిలియన్ మార్క్ డేస్ ను సాధించింది. ఇప్పుడు బుక్ మై షో మిలియన్ టికెట్స్ లిస్ట్ లో ప్రభాస్ సరసన చేరారు రిషబ్ శెట్టి.

## కాంతార ప్రీక్వెల్ బాక్సాఫీస్.. అసలు గేమ్ ఇప్పటినుంచే..

కాంతార.. కాంతార.. కాంతార.. కొన్ని రోజులుగా ఎక్కడ చూసినా ఆ సినిమా కోసమే చర్చ నడుస్తోంది. మూడేళ్ల క్రితం వచ్చి బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించిన కాంతార మూవీకి ప్రీక్వెల్ గా ఇప్పుడు కాంతార చాప్టర్ 1 రూపొందిన విషయం తెలిసిందే. కన్నడ ప్రముఖ నటుడు రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన ఆ చిత్రం అక్టోబర్ 2న రిలీజ్ అయింది. ముందు రోజు ప్రీమియర్స్ పడగా.. ఆడియన్స్ నుంచి పాజిటివ్ టాక్ వచ్చింది. ఆ తర్వాత అది విపరీతంగా స్ప్రెడ్ అవ్వగా.. అడ్వాన్స్ బుకింగ్స్ ఫుల్ జోష్ లో జరిగాయి. దసరా సెలవులు.. వీకెండ్ కలిసి రాగా.. దాదాపు నాలుగు రోజుల పాటు అన్ని చోట్ల హౌస్ ఫుల్ బోర్డులు కనిపించాయి. బుక్ మై షోలో 50 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడయ్యాయి. ఆ వివరాలు ఇలా.. ప్రీ సేల్స్: 916ఐ 1వ రోజు: 1.28 మిలియన్లు 2వ రోజు: 1.27 మిలియన్లు 3వ రోజు: 1.30 మిలియన్లు 4వ రోజు: 1.04 మిలియన్లు మొత్తం టిక్కెట్లు: 5.80 మిలియన్లు



బుక్ మైషోతోపాటు మిగతా టికెట్ బుకింగ్ ప్లాట్ ఫామ్స్, థియేటర్స్ లో టికెట్లు కూడా పెద్ద ఎత్తున సేల్ అయ్యాయి. దీంతో కాంతార డామినేషన్ ఎలా ఉందో చెప్పనక్కర్లేదు. సౌత్ టు నార్త్ అన్ని చోట్ల భారీ వసూళ్లను రాబడుతోంది. రిలీజ్ అయిన ప్రతి సెంటర్ లో కూడా దూసుకుపోతోంది. ఉత్తరాదిలో ఇప్పటి వరకు రూ.68 కోట్లకు పైగా సాధించింది. కాంతార హిందీ కలెక్షన్లు ఇలా.. 1వ రోజు : రూ.17.50 కోట్లు 2వ రోజు: రూ.11 కోట్లు 3వ రోజు: రూ.19 కోట్లు 4వ రోజు: రూ.21 కోట్లు అలా ఉత్తరాదిలో కూడా మంచి వసూళ్లు సాధించిన కాంతార ప్రీక్వెల్.. రిలీజ్ అయిన ఫస్ట్ వీకెండ్ కు రూ.300 కోట్ల క్లబ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. రూ.89 కోట్ల ఓపెనింగ్స్ సాధించిన ఆ సినిమా.. శుక్రవారం రూ.65 కోట్లు రాబట్టింది. శనివారం రూ.82 కోట్లు వసూలు చేయగా.. ఆదివారం రూ.90 కోట్లు రాబట్టినట్లు తెలుస్తోంది. తద్వారా రూ.300 కోట్లకు పైగా సాధించింది. ఇంతవరకు బాగానే ఉంది కానీ.. ఇప్పుడు కాంతార చాప్టర్ 1కు అసలు పరీక్ష అని చెప్పాలి. ఎందుకంటే దసరా సెలవులు అయిపోయాయి. స్కూళ్లు, కాలేజీలు మొదలయ్యాయి. దీంతో అంతా ఎవరి పనుల్లో వారు బిజీ. కానీ సినిమా ఇప్పటి వరకు రూ.300 కోట్లు రాబట్టినా.. బ్రేక్ ఈవెన్ టార్గెట్ కు చాలా దూరంగా ఉందనే చెప్పాలి. కాబట్టి ఇప్పుడు వీక్ డేస్ లో కూడా భారీ వసూళ్లు సాధించాల్సి ఉంది. అప్పుడే బాక్సాఫీస్ వద్ద క్లీన్ గా హిట్ గా నిలుస్తోంది. అలా జరగాలంటే మేకర్స్ ప్రమోషన్స్ తో సందడి చేయాలి. ఇంకా సినిమాపై బజ్ క్రియేట్ చేయాలి. అప్పుడు మళ్లీ అడ్వాన్స్ బుకింగ్స్ బాగా జరుగుతాయి. సాలిడ్ వసూళ్లు వస్తాయి., మరేం జరుగుతుందో వేచి చూడాలి.

